ప్రజాశక్తి
సోమవారం 13 జనవరి 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





'ఎల్లా ప్రగడ' జయంతి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక పొగతోటలోని మాదాల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు 130వ జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా పీ.హెచ్.పీ అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య అధ్యక్షత వహించారు. జనరల్ లాప్రోస్కోపిక్ అండ్ ఎండోస్కోపిక్ సర్జన్ డాక్టర్ మాదాల వెంకట తరుణ్ డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. నవయుగ ధన్వంతరి, పరిశోధనాశీలి డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ఎన్నో పరిశోధనలు నిర్వహించారన్నారు. డాక్టర్ వెంకట తరుణ్ ని జిల్లా పీ.హెచ్.పీ నాయకులు శాలువా, పూల మొక్కతో ఘనంగా సన్మానించారు. జిల్లా పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాసు, చిట్లూరి వీరయ్య, నరసాపురం ప్రసాద్ పాల్గొన్నారు.



తెలుగు ప్రజల సంస్కృతికి ప్రతీక 'సంక్రాంతి' : ఆనం

శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



ఆనం రామనారాయణరెడ్డి
దేవాదాయ శాఖా మంత్రి



పొంగూరు నారాయణ
మున్సిపల్ శాఖా మంత్రి

ప్రజాశక్తి-నెల్లూరు

తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన 'పొంగూరు

తెలుగు ప్రజలకు విశిష్టమైన పండుగను సంక్రాంతిని ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర పట్టణాభివద్ధి శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదలచేశారు.

సుఖ సంతోషాలు వెల్లివిరియాలి : కలెక్టర్



ఓ ఆనంద్ ,కలెక్టర్

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఓ .ఆనంద్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో పంటలు బాగా పండి రైతులు,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతోఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ శ్రీ కార్తీక్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

'ఇంటూరి' 'బుర్రా' 'తూమాటి' శుభాకాంక్షలు



ఇంటూరి నాగేశ్వరరరావు
ఎంఎల్ఎ



తూమాటి మాధవరావు,
ఎంఎల్సి



బుర్రా మధుసూదన్
యాదవ్, వైసిపి ఇన్‌ఛార్జి

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు నియోజకవర్గ ప్రజలకు భోగి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను తెలుపుతున్నట్లు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, భోగ భాగ్యాలతో, పాడిపంటలతో, సిరి సంపదలతో తులతూగాలని ఎమ్మెల్యే ఇంటూరి ఆకాంక్షించారు. భోగభాగ్యాలను ఇచ్చే భోగిప్రజలందరికీ సంతోషాలివ్వాలని కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సంక్రాంతి పండుగను ప్రజలు బంధు మిత్రులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఎంఎల్సి తూమాటి మాధవ రావు ఆకాంక్షించారు ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక దర్గామిట్ట ప్రాంతంలోని ఎన్‌జిఒఎస్ అసోసియేషన్ భవనంలో అసోసి యేషన్ నగర శాఖ క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు హాజరై ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను ప్రభుత్వం శనివారం విడుదల చేయడములో ముఖ్య భూమిక పోషించిన ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వి శివారెడ్డి అలపర్తి విద్యా సాగర్‌లకు జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యదర్శి గాది రాజు రామకష్ణ,అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ కోశాధికారి ప్రసాద్ రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పెంచలయ్య, ఉపాధ్యక్షులు కరుణమ్మ,కష్ణం రాజు,కిరణ్,సతీష్ బాబు,సంయుక్త కార్యదర్శులు గిరిధర్ విజయకుమార్ రాజేంద్ర ప్రసాద్ ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రముఖ ఫిజిషియన్ డాక్టరు టి.కోటేశ్వరరావు పుట్టిన రోజును పురస్కరించుకోని వారి సతీమణి, రెడ్‌క్రాస్ క్యాన్సర్ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ పి.లక్ష్మి జనహిత వాత్సల్య ఆశ్రమానికి రూ. లక్ష విరాళంగా అందజేశారు. ఆదివారం ఆశ్రమంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ విరాళాన్ని జనహిత వాత్సల్య ఆశ్రమం ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవీ సాంబశివరావుకి అందజేశారు. డాక్టరు పి.లక్ష్మి మాట్లాడుతూ తాము అందిస్తున్న ఈ విరళాన్ని ఆశ్రమ నిర్వహణకు పిల్లల విద్యాభివద్ధికి వినియోగించుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు సుజాత మాట్లాడారు. రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ గా వ్యవహరిస్తూ ఎంతో మంది క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తున్న డాక్టర్ లక్ష్మి సేవలను ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, ఏపీ హంస (ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు కొనియాడారు

వెంకటరత్నంకు ఘన నివాళి



వెంకటరత్నం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని యూటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయ పత్రిక సంపాదకుడు 'మైనేని వెంకటరత్నం' వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మైనేని వెంకటరత్నం చిత్రపటానికి యుటిఎఫ్ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ మైనేని వెంకటరత్నం పత్రిక ప్రారంభ సంపాదకుడిగా ఉంటూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కీలక పాత్ర పోషించారన్నారు. పత్రికను ఒక ఆయుధం గా ఉపయోగించారన్నారు. ఆ పత్రిక ద్వారా ఉపాధ్యాయులను చైతన్యపరచటం, వత్తి పరమైన విషయాలు పట్ల అవగాహన పెంచుకోవడం కొరకు పత్రిక ఎంతోగానో దోహదపడిందన్నారు. జీవితంలో చివరి వరకు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.వి.శేషులు, జీవి చలపతి శర్మ, అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, జిల్లా కోశాధికారి ఏ.మురళీధర్ రావు, జిల్లా కార్యదర్శులు ఎన్. సురేంద్రబాబు,ఈ.బాలరాగయ్య,కె.అనిల్ కుమార్ ,రాష్ట్ర కౌన్సిలర్ ఆర్. సీనయ్య,మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెండి సీనయ్య,ఎస్‌కె.రియాజ్ , నరసింహులు, ఎస్‌కె.ఖాదర్ బాషా,బి.పార్వతీశం, సుబ్రహ్మణ్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు

జనహిత వాత్సల్య చిన్నారుల వద్దుల ఆశ్రమ చిన్నారులకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరిం చుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత నూతన దుస్తులు అందజేశారు. ఆదివారం ఆశ్రమం ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత చేతుల మీదుగా తల్లి తండ్రి లేని వాత్సల్య పిల్లలకు తల్లిదండ్రుల్లాగా వ్యవహరించి పిల్లల ఆశీర్వదించారు. అనంతరం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న జనహిత వాత్సల్య ఆశ్రమం ఆయాలు, సిబ్బందికి వారణాసి శేషగిరిరావు రిటైర్డ్ జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ దుస్తులు అందజేశారు. రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ జీవీ పుల్లారెడ్డి వారి సోదరులు రిటైర్డ్ డి ఈ జివి రామి రెడ్డిచే కేక్ కట్ చేసి పిల్లలకు అందజేశారు. సంక్రాంతి పండుగ పిండి వంటకాలను అరెసెలను ప్రభుత్వ ఉపాధ్యాయులు సురేష్, కుటుంబ సభ్యులు పిల్లలకు అందజేశారు. టీం నిర్వాహకులు అరవ పరిమళ, ఆర్ ఇందిరా రిటైర్డ్ సిహెచ్ఓ, జి.వి. పుల్లారెడ్డి రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్, వారణాసి శేషగిరిరావు రిటైర్డ్ స్టాటిస్టికల్ ఆఫీసర్, కల్పం శ్రీనివాసులు రిటైర్డ్ అకౌంటెంట్ ఖాదర్ మస్తాన్ గారు రిటైర్డ్ సిహెచ్ఓ పీపుల్ల రిటైర్డ్ పిహెచ్ఎన్, జి బ్రహ్మారెడ్డి హెచ్ ఓ శేషగిరిరావు సీనియర్ అసిస్టెంట్, అరుణ రాణి పిహెచ్ఎన్, జలీల్ అహమ్మద్ హెల్త్ సూపర్వైజర్, వి మురళీకష్ణ సూపర్వైజర్ బాను రేఖ ఉన్నారు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాశక్తి - వలేటివారిపాలెం

ప్రజల ఆర్థిక అభివద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ పథకం ఏపీడీ జె బాబురావు అన్నారు. ఆదివారం మండలంలోని పోకూరు గ్రామంలో ఘట్టమనేని రమాదేవికి ప్రభుత్వం కేటాయించిన గోకులం షెడ్డును ఎపిడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులు రూ 2.30 లక్షలనిధులను గోకులం షెడ్డు కోసం ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు. దీనిలో రూ 23 వేలు లబ్ధిదారుని వాటా కాగా రూ 2.07 లక్షలను ప్రభుత్వం కేటాయించిందని, ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికాభివద్ధి సాధించాలని ఏ పీ డీ ఆకాంక్షించారు. ఎన్‌ఆర్ఈజీఎస్ ఏపీఓ కె టి ఉమా మహేష్, ఈసీ వంశీ, టి ఏ ఎం అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ నవులూరి సుబ్బానాయుడు, పోకూరు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ముళ్ళమూడి మాల్యాద్రి, టిడిపి నాయకులు సోమినేని తిరుమలరావు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, గొట్టిపాటి హరికష్ణ, నలమోతు రవీంద్ర, అత్తోట వెంకటేశ్వర్లు, బొల్లినేని నరసింహం, నవులూరి రామ్ గోపాల్, రమణయ్య, ఉన్నారు.

ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు అంకమ్మ తల్లి అమ్మవారిని మాజీ మంత్రి మహీధర్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో జరుగుతున్న అనివేటి మండప నిర్మాణ పనులను ఆయన పరిశీలించి, మండపాన్ని త్వరగా పూర్తి చేయాలని శిల్పి శ్రీనివాస్ ను కోరారు. ఆయన వెంట ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఉన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు మండలంలోని చేమిడిదపాడులోని ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్న పలువురిని ఎస్ఐ వెంకట్రావు దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 3 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకట్రావు తెలిపారు.

వైసిపి మండల అధ్యక్షులుగా రవికుమార్ యాదవ్



రవికుమార్ యాదవ్

ప్రజాశక్తి -సైదాపురం : వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి సైదాపురం మండల అధ్యక్షులుగా రెండోసారి సైదాపురం గ్రామానికి చెందిన మన్నారపు రవికుమార్ యాదవ్ నియమించారు. ఆయన గతంలో ఎంపిపిగా, సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉంది. మండల పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి, మండల వైసిపి, నాయకులు కార్యకర్తలు కతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

పతంగులు ఎగురవేసేటప్పుడు అప్రమత్తం

ప్రజాశక్తి-నెల్లూరు

సంక్రాంతి పండుగ మూడు రోజులు కుటుంబ సభ్యులందరితో కలిసి సంతోషంగా నిర్వహించుకోవాలని, విద్యుత్తు లైన్లు, ట్రాన్స్ఫార్మర్లకు సమీపంలో గాలిపటాలు(పతంగులు)ఎగురువేసేటప్పుడు పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదాలతో అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పర్యవేక్షక ఇంజనీర్ వి. విజయన్ సూచించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సంక్రాంతి సందడివేళ హుషారుతో ఉరకలు వేసే చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తుంటారని ఈ క్రమంలో సమీపంలోని విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లకు తగిలి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ఖాళీ ప్రదేశాలలో గాలిపటాలు ఎగురువేయడం శ్రేయస్కరమన్నారు.

రామారావుకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం డివి నగర్ లో టిడిపి నాయకుడు మురకొండ రామారావు శనివారం రాత్రిమతి చెందారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం రామారావు ఇంటి వద్దకు వెళ్లి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

'ఎలికేరు' చప్టా వద్ద అవస్థలు తీరేనా..!

ప్రజల విజ్ఞప్తులను పట్టించుకోని ప్రభుత్వం - ఎంఎల్ఎ 'ఇంటూరి' చొరవ చూపాలంటున్న జనం




ఇటీవల కురిసన వర్షాల సమయంలో ఉధృతంగా ప్రవహిస్తున్న ఎలికేరు (ఫైల్)

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

చెమిదపాడుపాడు గ్రామానికి వెళ్లే మార్గం మధ్యలో ఎలికేరు నేల చప్టా ఉంది. అది చిన్నపాటి వర్షానికి వరద నీరు ప్రవహించడం వల్ల చిమిడిదిపాడు, స్వర్ణజపురం గ్రామల్లోని ప్రజలు రాకపోకల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠ శాలలకు వెళ్లే సమయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్య కారణంగా కావలి, కందుకూరు. నెల్లూరు లో ఉన్న నెల్లూరు వెళ్లే పేషెంట్లు ఏరు దాటలేక ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణులు, చిన్నారులు బాగా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై సర్పంచ్ చిత్తారు హైమావతి, తాటి తోటి రాఘవ, సిపిఎం నాయకులు వర్ధినేనీ బ్రహ్మయ్య . రైతు సంఘ నాయకులు దామా కష్ణయ్య అనేకసార్లు అధికారులకు వివరించినా ఫలితం లేదు. వర్షాల సమయంలో గుడ్లూరు ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు ఈ ఎలికేరును పరిశీలించిన ప్పటికీ అనంతరం తగు చర్యలుఏమీ చేపట్టలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అడవి రాజుపాలెం వెళ్లే రహదారిలో కూడా ఇదే విధంగా చిన్నపాటి వర్షానికి వరద నీరు రావడం వల్ల అడవి రాజుపాలెం .అమ్మవారి పాలెం. అగ్రహారం .. గ్రామ ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజుపాలెం ఎస్‌సిల శ్మశానాని వెళ్లే దారి లో ఈ ఎలికేరు ప్రవహిస్తుందని. ఆ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలన్నింటిపై స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవ చూపి ప్రజల రాకపోకలు సాఫీగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కొల కలూరి ఆమోసు చెమిడిదపాడు గ్రామానికి చెందిన వర్ధిని బ్రహ్మయ్య .తాటి తోటి రాఘవ. గ్రామ సర్పంచ్ చిత్తారు హైమావతి. చిత్తూరు మల్లికార్జున తదితరులు కోరారు.

108 ఉద్యోగుల సేవలు మరువలేనివి : ఇంటూరి



ఎంఎల్ ఇంటూరిని సత్కరిస్తున్న 108 ఉద్యోగులు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆదివారం 108 ఉద్యోగుల జీతం పెంపుదలపై సిబ్బంది అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. తొలుత 108 సిబ్బంది ఎంఎల్ఎను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ 108 సిబ్బంది సేవలు మరువలేనివన్నారు.ప్రజల ప్రాణాలను కాపాడటం, సకాలంలో ఆస్పత్రిలో చేర్పించటమే కర్తవ్యంగా పనిచేస్తున్నారన్నారు.108 సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా మరో 190 108 వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో 108 సిబ్బంది తమ కష్టాన్ని గుర్తించి వేతనాలు పెంచాలని పలుమార్లు ఆందోళన చేసిన పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచార హామీలో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 108 సిబ్బందికి రూ 4,000 జీతాన్ని పెంచిందని ఎంఎల్ఎ తెలిపారు. 108 ఉద్యోగులు మాట్లాడుతూ మా కష్టాన్ని గుర్తించిన మాకు రూ 4,000 జీతాన్ని పెంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకి సిబ్బంది ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ ఇంద్రాణి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, హాస్పిటల్ కమిటీ మెంబర్ గడ్డం మాలకొండయ్య, భూషయ్య, శిగా తిరుపాలు, చిలకపాటి మధు, షేక్ రఫీ, చీదేళ్ల వేణుగోపాల్ ఉన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా

భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు

నిరసనలకు సిపిఎం పిలుపు

ప్రజాశక్తి -నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై అదనపు భారాలను మోపడాన్ని వ్యతిరేకిస్తూ నేడు భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను వేసి ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను విస్మరించి, ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారాలు మోపడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సిద్ధార్థ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు




మాట్లాడుతున్న రామారావు

గత పది హేను ఏళ్లుగా విద్యా రంగంలో అనేక విజయాలను సాధిస్తున్న సిద్ధార్థ సంస్థలను కళాశాల స్థాయికి చేర్చిన ఘనత విద్యార్థులు, తల్లితండ్రులు, సిబ్బందికే దక్కుతుందని సాయి బాబా ఐఐటి , మెడికల్ అకాడమీ మొదటి వార్షికోత్సవం సందర్భంగా సిద్ధార్థ విద్యా సంస్థల ఛైర్మన్ జి రామారావు పిలుపు నిచ్చారు. కందుకూరులో సిద్ధార్థ విద్యా సంస్థల ప్రాంగణంలో ఆదివారం మొదటి వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. విద్యార్థులు వారి తల్లిదండ్రులు , కళాశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ లభా పెక్ష లేని విద్యా విధానం , విద్యార్థుల ఉన్నత స్థాయి కి చేరుకోవడమే తమ లక్ష్యమని రామారావు అన్నారు. మరో ముఖ్య అతిథిగా కష్ణ కుమార్ మాట్లాడు తూఎన్నో అవరోధాలు ఎదురైనా విద్యా సంస్థలను ఈ స్థాయిలో తీర్చిన ఘతన రామారావుకు దక్కుతుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు, సిబ్బంది గౌతమ్ , బాలాజీ, మణిపాల్ రెడ్డ, హై స్కూల్ హెడ్ మాస్టర్ తుమ్మ హరి బాబు ఉన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలో ఎక్కడైనా కోడి పందాలు, పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకట్రావు హెచ్చరించారు. ఆదివారం ఆయన మాట్లాడారు. కోడి పందేలకు అనుమతు లేవన్నారు. ఎక్కడైనా కోడి పందేలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గుర్తిస్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

పలుచోట్ల యువజనోత్సవాలు



ప్రజాశక్తి-నెల్లూరు

10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్ సి సి లెఫ్టినెంట్ కమాండర్ కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు కే ఎన్ ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల సెకండ్ ఆఫీసర్ అసోసియేట్ ఎన్ సి సి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వివేకానందుడి విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. నరేంద్ర బాబు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానందుడు అని అన్నారు. స్థానిక దర్గామిట్ట లో ఉన్నటువంటి సెయింట్ జోసెఫ్ నర్సింగ్ కళాశాలలో ఆదివారం నాడు స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ను నెహ్రూ యువ కేంద్ర, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విక్రమ సింహపురి యునివర్సిటీ వైస్ ఛాన్సలర్ విజయ్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ముందుగా నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటు న్నామన్నారు.యువత ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద ను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని కోరారు. అనంతరం ఏపీ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్, సెయింట్ జోసెఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ ఆంథోనీ మేరీ మాట్లాడారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విక్రమ సింహపురి యునివర్సిటీ వైస్ ఛాన్సలర్ విజయ్ భాస్కర్ రావు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి స్వామి వివేకానంద, ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలన్నారు. సెయింట్ జోసెఫ్ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, నెహ్రూ యువ కేంద్ర వారు, ఎన్ ఎస్ ఎస్ ఉన్నారు.

జనసేన ఆధ్వర్యంలో..

స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం జనసేన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం నగరంలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నగర కార్యదర్శి హేమచంద్ర యాదవ్,వర్షన్, వెంకీ,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చుక్కల భూములను ఆన్‌లైన్ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని చిన లాటరీ గ్రామంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఎస్టీ సాగు చేస్తున్న చుక్కల భూములకు ఆన్లైన్ చేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని సిపిఎం నాయకులు జి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. 2006లో ప్రభుత్వం పేదలకు అసైన్మెంట్ భూములు పంపిణీ చేసిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు వివిధ రకాల పంటలు వేసి సాగు చేసుకుంటున్నారన్నారు. వాటిని చుక్కల భూముల పేరుతో ఆన్లైన్ చేయకుండా ఉండడం సరికాదన్నారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చుక్కల భూములను ఆన్లైన్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నరసాపురం గ్రామంలో గత ప్రభుత్వం శ్మశాన భూమిని జగనన్న కాలనీలకి పట్టాలు పంపిణీ చేసిందన్నారు. అక్కడ శ్మశానం లేని కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారని సిపిఎం స్థానిక నాయకులు పూసల పాలయ్య పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుడ్లూరు నుండి నరసాపురం వరకు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా తయారైందని, అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని సిపిఎం గుడ్లూరు కార్యదర్శి కొట్టే వెంకయ్య డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో సీజనల్ వ్యాధులైన జ్వరాలు ఉన్నాయని, వైద్యాధికారులు స్పందించి శాటినేషన్ చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్డుకు అడ్డంగా వాహనాలు

ట్రాఫిక్‌కు అంతరాయం



ప్రజాశక్తి-కందుకూరు : పామూరు రోడ్డులో ప్రతి రోజూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగతోంది. ఈ ట్రాఫిక్ సమస్య ఎన్నో రోజుల నుంచి పట్టణ ప్రజలను వేధిస్తోంది. నిరంతరం పోలీసులు చర్యలు తీసుకుంటూ ట్రాఫిక్ ని పునరుద్ధరిస్తూ వారి వంతు వారు బాధ్యతగా విధులు నిర్వహిస్తూ ఉన్నారు. వాహనదారులు బాధ్యతారాహిత్యంగా ఉన్నారు. సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ వంటి నగరాల నుంచి కందుకూరుకి వేల సంఖ్యలో వాహనాలు వచ్చాయి. రోడ్లు పక్కన కార్లు పార్కు చేసి వెళ్లి పోతున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.నడి రోడ్డు మీద వాహనాలు నిలపడంతో సామాన్యులు రోడ్లపై రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్న ఫలితం ఉండటం లేదు. వాహనచోదకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు కోరుతున్నారు.

సంక్రాంతి ఆటలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కందుకూరులోని గిరిజన సంఘం ,ఉప్పు చెరువులో సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు జరుగుతున్నాయని ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మల్లికా, ఎం పద్మ, సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి రామ్మూర్తి, ఎస్.కె సల్మా ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంఘం, ఉప్పు చెరువులో ఆటలు పోటీలు జరుగుతున్నాయని మహిళలకు ముగ్గుల పోటీ ,పాటలు,డాన్సు, కుర్చీలాట, కుండగొట్టుట ,షిప్పింగ్ ,వాటర్ బాల్స్, పురుషులకు స్లో సైకిల్స్, తాళ్లు లాగటం, కుండ కొట్టడం, పాటలు ,డాన్సులు జరుగుతాయన్నారు. బహుమతులు అందజేస్తామన్నారు.


మాట్లాడుతున్న డిఎస్‌పి వేణుగోపాల్

సత్ప్రవర్తనతో రౌడీషీట్లు తొలగిస్తాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రౌడీషీట్లు ఉన్నవారు సత్ప్రవర్తన కలిగి ఉంటే వారిని గురించి రౌడీషీట్లు తొలగిస్తామని ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈ మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి పలువురు రౌడీషీట్లు కలిగిన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ రౌడీషీట్లు కలిగిన వారు చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిస్థాయిలో నిలిపివేసి ప్రశాంతంగా వారి బతుకు వారు బతకాలన్నారు. గొడవలకు పాల్పడడం వంటివి మానుకోవాలని వారికి సూచించారు. సత్ప్రవర్తన కలిగిన వారిపై ఉన్న రౌడీషీట్లను కూడా తొలగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐ గంగాధర్‌తో పాటు డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్‌సిసి పరీక్ష



ప్రజాశక్తి-కావలి

శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో "10వ ఆంధ్రా నావెల్ యూనిట్"కు సంబంధించి 2023-2025కి వార్షిక పరీక్షలు యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ బాలాజీ గణేష్ గోదంగావే ఆదేశాలు అనుసరించి ఆదివారం పకడ్బందీగా నిర్వహించారు. కావలి వెంగళ రావునగర్ శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాల, 8వ వార్డుపురపాలక ఉన్నత పాఠశాల, అల్లూరు ఆర్.కె.కె.సి, ఇస్కపల్లి జెడ్‌పి.హెచ్.ఎస్, ఒట్టూరు ఆదర్శ పాఠశాలల నుండి మొత్తం 188 మంది కేడెట్స్ హాజరు అయ్యారు. ఈ పరీక్షలో డ్రిల్, రాత పరీక్షలు నిర్వహించారు. రెండుసంవత్సరాలు నేర్చుకొన్న విషయాల్లో ఎంత మేర కేడెట్స్ నేర్చుకొన్నారో పరీక్షించారు. డ్రిల్ ప్రాక్టికల్స్‌ను పి.ఐ. సిబ్బంది శివ ప్రసాద్, రంజిత్ నిర్వహించారు. రాత పరీక్షను ఎ.ఎన్.ఒ.లు, విద్యా సాగర్, మస్తాన్, కొండారెడ్డి, కేర్ టేకర్స్ కిరణ్, మల్లిఖార్జున నిర్వహించారు. ఈ పరీక్షకు పరిశీలకులుగా "10వ ఆంధ్ర నావెల్ యూనిట్" సూపరింటెండెంట్ జి.ఎస్ ముకుంద్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఎన్.సి.సి సిబ్బంది సాయి, పాఠశాల బోధనేతర సిబ్బంది వీరయ్య పాల్గొన్నారు.

అభ్యర్థులను ఆపడం అన్యాయం

ప్రజాశక్తి-కావలి

పోలీస్ కానిస్టేబుల్ రాతపరీక్షల్లో అర్హులై, రెండేళ్ల తర్వాత జరుగుతున్న దేహదారుఢ్య పరీక్షకు వెళ్లిన అభ్యర్థులను వారి తప్పు లేకుండా, అర్హత వయసు దాటిందని, అనర్హులుగా ప్రకటించి దేహదారుఢ్య పరీక్షకు అనుమతి నిరాకరించడం ప్రభుత్వానికి రిక్రూట్‌మెంట్ బోర్డుకు సరికాదని కావలి మహిళా సామాజిక కార్యకర్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు చాకలకొండ శారద ఖండించారు. 2022లో రాష్ట్రవ్యాప్తంగా 411 ఎస్.ఐ. పోస్టులు, 6100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల కాగా ఎస్.ఐ. పోస్టులు ప్రిలిమ్స్, దేహదారుఢ్య పరీక్షలు జరిగాయి. కానీ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలు 2023, జనవరి 22 న 91, 507 మంది హాజరయ్యారు. హోమ్ గార్డులు తమ సర్వీసును పరిగణనలోకి తీసుకోవాలని కోర్టుకు వెళ్లడం, 2024 ఎన్నికల కోడ్ కారణంగా దేహదారుఢ్య పరీక్షలు వాయిదా పడేవాటికి పోటీపడిన అభ్యర్థులకు వయోపరిమితి తగినట్లే ఉన్నప్పుడు అర్హులంతా దేహదారుఢ్య పరీక్షకు అర్హులని అప్లై చేసుకోమని, విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారంతా దేహదారుఢ్యం కోసం అత్యంత శ్రమ కోర్చి, ఈవెంట్స్‌కు సిద్ధమై ఎంపికల్లో పాల్గొనడానికి వెళ్లగా, వయస్సు పరిమితి దాటిపోయిందని పరీక్షలో పాల్గొనే అర్హత లేదని తిరస్కరించడం యువతను తీవ్రంగా నిరాశ పరచడమేనన్నారు. ప్రభుత్వానికి రిక్రూట్మెంట్ బోర్డుకు ఇది క్రమశిక్షణ కాదని, యువత జీవితంతో ఆటలాడుకోవడమేనన్నారు. నోటిఫికేషన్ విడుదలకు ఆరు నెలలు తాత్సారం చేసిన ప్రభుత్వ పోరాటాలకు రోజుల నుండి నెల వ్యవధిలో అర్హత లేదనడమేంటని అభ్యర్థులు చేసిన తప్పేమిటని ప్రశ్నించారు. కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షకు ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులందరినీ అనుమతిస్తూ ప్రభుత్వం తక్షణమే ప్రకటించి, లక్ష్యంతో శిక్షణ పొందిన యువతకు న్యాయం చేయాలన్నారు.



జిల్లాస్థాయి పారా క్రీడల ఎంపికలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఏపి పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30వ తేదీన గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు జనవరి 20వ తేదీన నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఎంపికలు జరుగుతున్నట్లు నెల్లూరు పారా క్రీడల జిల్లా అధ్యక్షులు టిసి మాల్యాద్రి నాయుడు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారా క్రీడల సాధికారిక సంస్థ, జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల కార్పొరేషన్ సౌజన్యంతో 20వ తేదీన ఉదయం 9గంటలకు నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో క్రీడాకారుల ఎంపికలు జరుగుతాయన్నారు. ఆసక్తి గల విభిన్న ప్రతిభావంతులు క్రీడాకారులు ఆధార్ జెరాక్స్, వికలాంగుల సర్టిఫికేట్, రెండు ఫోటోలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పారా క్రీడల జిల్లా కార్యదర్శి కటారి యాదగిరి పాల్గొన్నారు.

సంప్రదాయాలకు ప్రతీక 'సంక్రాంతి'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని సిఐ గంగాధర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భోగి, మకరసంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని ప్రజలంతా ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలన్నారు. అదేవిధంగా నిర్వహిస్తే పోలీసు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని ప్రజలకు మరోమారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

స్వామి వివేకానంద జయంతి



ప్రజాశక్తి-కావలి : సమాజంలో స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమని ఎంఎల్ఎ దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని ఆదిలక్ష్మమ్మ కుడుకలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి ఆయన పూలమాలవేశారు. స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నారా మాలకొండయ్య నాయుడు, బచ్చు వీరాస్వామి, చన్నా వెంకట రామయ్య, మాదల నరసింహులు, సహాయకార్యదర్శి ఎం.వాలకొండారెడ్డి, కమిటీ సభ్యులు బంగుబురి ప్రకాష్ రావు, శ్రీహరి, పొట్టూరి శ్రీనివాసులు బిజెపి నాయకులు నాయుడుపారాంప్రసాద్, బిజెపి నేత కందుకూరు వెంకట సత్యనారాయణ, తోట వెంకటేశ్వర్లు, అన్నదాత మణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్వామి వివేకానంద యువతకు సదా ఆదర్శప్రాయుడని రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బిజివాడ రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతిని ఘనంగానిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, ఓరుగంటి వెంకట్ కృష్ణ, ఎ వి హనుమకుమార్, పి.లోకేశ్వర రెడ్డి, పి.సాయికుమార్, బివిస్ ప్రసాద్, ఎస్ సుభాష్, గాదిరెడ్డి మురళి కృష్ణ, రోటరీ క్లబ్ కార్యదర్శి మొగల్ సలీంబేగ్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని గువ్వాడి గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువత వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద ఆశయాలను యువత ముందుకు తీసుకువెళ్లాలని ఉపాధ్యాయుడు సుధాకర్ సూచించారు. కార్యక్రమంలో యువత యలగాని ప్రభాకర్ రావు, వంశీ, కేశవ, చెన్నారాయుడు, కిరణ్, లోకేష్, రవీంద్ర, సతీష్ చిన్నాయలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : స్వామి వివేకానంద జయంతి వేడుకలను బిజెపి మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మి పార్టీ కార్యకర్తలు ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, పసుపులేటి పెంచలయ్య, యువనాయకుడు రామ్‌చరణ్, హర్షవర్ధన్, కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి


మాట్లాడుతున్న కాకు వెంకటయ్య

మెట్టప్రాంత రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని ఏపి రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారి కుటుంబాలకు అండగా నిలుస్తామన్న ఇచ్చిన మాట తప్పారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తయిందని ఈ ప్రాంత రైతులు వారి కుటుంబ జీవనంకు అధిక ప్రయివేటు వడ్డీలతో విపరీతంగా పెట్టుబడులు పెట్టి కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక దళారుల పాలైనట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నో ఆశలతో పండించిన పంట చేతికి వచ్చిన ప్రభుత్వం కనీస మద్దతు ధర ఇవ్వకపోవడం బాధకారమన్నారు. గత సంవత్సరం రూ.2,300 నుండి రూ.2,500 వరకు 75 కేజీలు బస్తా అమ్ముడు పోయాయని ఇప్పుడు దళారులు రూ.1200 నుండి రూ.1400లకు దోచుకొని పోతున్నారని వాపోయారు. పండుగ మాసంలో రైతులు గగ్గోలు పెట్టే దుస్థితి మెట్ట రైతులకు పంట మద్దతు ధర లేక పోవడం శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధరను కల్పించి వెంటనే రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ మార్కెట్ ద్వారా ధాన్యాన్ని ప్రభుత్వమే నిర్ధేశించిన ధరలు ప్రకారం కొనుగోలు చేసి రైతులను ఆదుకోని ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి నష్ట పోయిన రైతులను ఆదుకోని రైతులు పక్షాన కూటమి ప్రభుత్వం నిల బడాలని డిమాండ్ చేశారు. రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-కోవూరు


పదవీ గ్రహీతలను సన్మానిస్తున్న దృశ్యం

వ్యాయామంతో చక్కని ఆరోగ్యం లభిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామం పెన్నానదిపై ఉన్న శివాలయం వద్ద ఇటీవల కాలంలో విజయాలు, పదవులు పొందిన స్విమ్మర్స్‌కు ఘనంగా తోటి స్విమ్మర్స్ ఆదివారం సన్మానం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మూలం రమేష్, దుబాయ్‌లో ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ కాంపిటీషన్లో పతకాలు గెలుచుకుని వచ్చిన పెన్నానది సీనియర్ హరిసింగ్, కనిగిరి రిజర్వాయర్ నీటిపారుదల కమిటీ శాఖ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రేబాలకు చెందిన ఎన్.రమణారెడ్డికి, సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శిగా ఎన్నికైన కత్తి శ్రీనివాసులు, సిపిఎం కమిటీ కార్యవర్గ సభ్యులు చెంగయ్యలకు తోటి స్విమ్మర్స్‌సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ స్విమ్మర్స్ మునగ నాగేశ్వరరావు, పెంచలయ్య, ఎం.వెంకటేశ్వర రావు, ఎన్.వెంకటరమణారెడ్డి, జి.భాస్కరరావు, కె.శ్రీధర్ రెడ్డి, ఎన్.వెంకటరామిరెడ్డి, రాజా, నారప నాయుడు, సుధాకర్ రాజు, పి.సుధాకర్‌యాదవ్, వెంకటసుబ్బయ్య, రత్నయ్య, రాజు, బాబురావు, లక్ష్మీకాంతం, నందకుమార్, స్విమ్మర్స్ భారీఎత్తున పాల్గొన్నారు.

నకిలీ సిగరెట్ గోడౌన్‌లో విజిలెన్స్ దాడి

ప్రజాశక్తి-కోవూరు


పరిశీలిస్తున్న అధికారులు

కోవూరులో గతకొంతకాలంగా నకిలీ సిగరెట్‌లను అమ్ముతున్నారన్న సమాచారంతో ఆదివారం నెల్లూరు విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులను విజిలెన్స్ సిఐ షేక్ సుభాని అధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోడౌన్‌లో రూ.48లక్షలు విలువైన జిటిపిఎల్ విమల్ సిగరెట్లు అక్రమంగా ఉన్నట్లు గుర్తించి, సీజ్ చేశామన్నారు. వీటిని బీహార్ నుంచి రవాణా జరుగుతుందని గుర్తించామన్నారు. బీహార్ నుంచి నేరుగా చెన్నై కేంద్రంగా రవాణా జరిగి అక్కడనుంచి వివిధ ప్రాంతాలకు అక్రమంగా తరలించి అక్రమ వ్యాపారం చేయడం జరుగుతుందన్నారు. దాడుల్లో వెంకటరెడ్డి, విజిలెన్స్ తహశీల్దార్ గోడ కృష్ణప్రసాద్, కోవూరు ఇన్‌ఛార్జి ఆర్ఐ ప్రసాద్ తదితరులున్నారు. దాడులు అనంతరం సిగరెట్‌లను కోవూరు పోలీసులకు అప్పగించారు.

దుస్తులు పంపిణీ



ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మాజీ ఎంఎల్ఎ పొన్నెబోయిన చెంచురామయ్య వత్సలమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు పోన్నెబోయిన చెంచుకిషోర్ – లక్ష్మీ ఆధ్వర్యంలో పూన్నూరు గ్రామంలోని వారి నివాసం వద్ద పేద ప్రజలకు దుస్తుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా పేదలకు ప్రత్యేక మెడికల్ క్యాంపుతో పాటు జీరో డిపాజిట్ బ్యాంకు ఖాతాను ప్రారంభించే వీలును కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 2003వ సంవత్సరం నుండి నిర్విరామంగా ప్రతియేటా పేద ప్రజలకు దుస్తులు పంపిణీ చేస్తామన్నారు. గిరిజనుల సంతోషమే తన మనసుకు తృప్తినిస్తుందన్నారు. తమ గ్రామంలోని ప్రజలకు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసిన డాక్టర్ బొల్లినేని రాజేశ్వరి, అరవింద్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పొన్నూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డాక్టర్ రిజ్వాన్‌కు సత్కారం

ప్రజాశక్తి-కావలి

కావలి రెడ్‌క్రాస్ భవనంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా అధ్యక్షతన, వాయిస్ ఆఫ్ ముస్లిమ్ మైనారిటీ అధ్యక్షులు, మొఘల్ సలీంబేగ్ ఆధ్వర్యంలో, విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇ.సి.ఇ అధ్యాపకులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న షేక్.రిజ్వాన్‌కు ఇటీవల ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీ చెన్నై వారి ద్వారా డాక్టరేట్ ప్రదానం చేసిన నేపథ్యంలో ముఖ్య అతిథులుగా కావలిసబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి.శ్రీధర్, రెడ్‌క్రాస్ గౌరవ అధ్యక్షులు బి.రవికుమార్ పాల్గొని ఘనంగా సత్కరించారు. విట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ షేక్.రజ్వి, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ ఖలీల్ అహమ్మద్, విశ్రాంత ఇంజనీర్ గోపికృష్ణ, రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, పద్మావతి, మహబూబ్ బాషా, మాజీ కౌన్సిలర్ నవాజ్ ఖాన్, విశ్రాంత లెక్చరర్ ప్రసాద్ రావు, హ్యాపీసేవా సంస్థ ఘని బాషా, లాయర్ నాగేంద్ర, జామియా మసీద్ అధ్యక్షులు షేక్.రషీద్ ఇర్షాద్, జెవివి కార్యదర్శి జి.హరనాథ్, జి.మురళికృష్ణ, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

మైనేని వెంకటరత్నంకు ఘన నివాళులు


కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు

యుటిఎఫ్ ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన మైనేని వెంకటరత్నం వర్ధంతిని ఆదివారం కోవూరులోని సీతాపోలయ్య భవన్‌లో నిర్వహించారు. మొదటగా సీనియర్ నాయకులు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి భాస్కర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మైనేని వెంకటరత్నం ఉపాధ్యాయ వృత్తి పోగొట్టుకొని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కోసం పని చేశారని, ఉపాధ్యాయులను చైతన్య పరిచేందుకు ఐక్య ఉపాధ్యాయ పత్రికను నిర్విరామంగా 15 సంవత్సరాలు నడిపారని, అంతేకాక అభ్యుదయ రచయితల సంఘంతో కలిసి పని చేశారని, ఆయన శ్రీశ్రీ, గురజాడ రచనలను ఎక్కువగా ఇష్టపడే వారిని వారి నుండి స్ఫూర్తి పొంది ఉద్యమంలో పని చేసే వాడిని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఖాజావలీ తెలియజేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, చెంచయ్య, బత్తల శ్రీనివాసులు, శేషయ్య, అల్లూరు మండల నాయకులు బి వెంకయ్య, జెవివి నాయకులు షేక్ రహమతుల్లా, బి శ్రీశైల, కొడవలూరు యుటిఎఫ్ మండల నాయకులు వెంకటేశ్వర్లు, చేబ్రోలు శ్రీనివాసులు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.


కావలిలో..

ప్రజాశక్తి-కావలి : యుటిఎఫ్ కావలి డివిజనల్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఐ.హెచ్.ఎల్. ప్రసాద్ ఆధ్వర్యంలో ఐక్య ఉపాధ్యాయ పత్రిక స్థాపకుడు, ప్రధాన సంపాదకుడు, కవి, రచయిత, దార్శనికుడు, మంచి వక్త, ఉపాధ్యాయులు, యుటిఎఫ్ ఆవిర్భావంలో ప్రధాన భూమిక పోషించిన దాచూరి రామిరెడ్డి, అప్పారి వెంకటస్వామితో కలసి, పత్రిక ద్వారా ఉపాధ్యాయ వర్గానికి, సమాజానికి యుటిఎఫ్ సంఘం సత్తాచాటిన మైనేని వెంకటరత్నం వర్ధంతి సందర్భంగా ఆదివారం ఘనంగా పుష్పాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, కలిగిరి మండల జిల్లా కౌన్సిలర్ శ్రీ గాదిరెడ్డి మురళీకృష్ణ, కావలి రూరల్ మండల అధ్యక్షులు షేక్ ముజీబ్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, సీనియర్ నాయకులు రామకృష్ణ, పఠాన్ ఇస్మాయిల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



హబీబ్‌బాషా నియామకం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి సిఫార్సు మేరకు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్ శాలీదాదా, ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చేవూరి శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో ఎఎస్‌పేట మండల కేంద్రానికి చెందిన సయ్యద్ హబీబ్ భాషాను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జనరల్ సెక్రటరీగా నియమించారు. ఆ నియమాక పత్రాన్ని దేవకుమార్ రెడ్డి చేతుల మీదుగా సయ్యద్ హబీబ్ భాషా అందుకోకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జనరల్ సెక్రెటరీ ఎన్నికైన సయ్యద్ హబీబ్ భాషా మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జనరల్ సెక్రటరీగా, నియమింప చేసేందుకు, విశేష కృషి చేసిన, జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డికి, అదేవిధంగా ఆత్మకూర్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏటూరు శ్రీనివాస్ రెడ్డి, షేక్ అల్లావుద్దీన్, హుస్సేన్ భాషా, బద్రి, నరేంద్ర, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

సిసికెమెరా కంట్రోల్ పరిశీలన


సిసి కెమెరాలను పరిశీలిస్తున్న డిఎస్‌పి వేణుగోపాల్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరులోని సిసి కెమెరాల కంట్రోల్ వ్యవస్థను ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్ ఆదివారం పరిశీలించారు. సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసి ఉన్న ఈ కంట్రోల్ వ్యవస్థ ద్వారా పట్టణంలోని ఏయే ప్రాంతాలలో కెమెరాలను ఏర్పాటు చేసున్నారో కంట్రోల్ రూము నుంచి పరిశీలించారు. ఆత్మకూరు పట్టణంలో పటిష్టమైన నిఘా ఉందని, నేరాలకు పాల్పడే వారిని గుర్తించడానికి వీలుగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేసినందుకు సిఐ గంగాధర్, ఎస్‌ఐలను డిఎస్‌పి అభినందించారు.

ఆటలపోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్


ప్రారంభిస్తున్న సిపిఎం పట్టణ కార్యదర్శి దేవిడ్‌రాజు

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీలలో క్రికెట్, షటిల్, ఫుట్‌బాల్, వాలీబాల్ ముగ్గుల పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు క్రికెట్, ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి క్రీడాప్రాంగణాన్ని ఆత్మకూరు పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్ రాజు ప్రారంభించారు. డివైఎఫ్ఐ జెండాను నాయకులు పఠాన్ జిలానిబాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి సిఐటియు నాయకులు జి.శివప్రసాద్, యుటిఎఫ్ నాయకులు హరికృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రికెట్‌ను కౌలు రైతుసంఘం నాయకులు జి.లక్ష్మీపతి, డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు ఎ.హజరత్తయ్య ప్రారంభించారు. ఫుట్‌బాల్ పోటీలను మాజీ వైస్‌చైర్మన్ షేక్ సంధాని బాషా ప్రారంచారు. డివైఎఫ్ఐ ఆర్గనైజర్స్ రిచర్డ్స్, నందా శ్రీను, ఫయాజ్, ఖాదర్ బాషా, మహేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు. క్రికెట్ పోటీలకు 40 టీములు, ఫుట్ బాల్ కు 4 టీములు వచ్చాయి. ఈ పోటీల్లో క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం తుపాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బి.వి.రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, విశ్రాంత లెక్చరర్ ఎంవిఎన్ ప్రసాద రావు సహకారంతో వ్యాసరచన, డ్రాయింగ్, ముగ్గుల పోటీలు, ఫ్యాన్సీ డ్రస్, ఎలెక్యుషన్ పోటీలు నిర్వహించి ఆదివారం బహుమతులు అందజేశారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్లా రఘుకుమార్ రెడ్డి, విశ్రాంత బి సి హాస్టల్ వార్డెన్ షేక్ ఖాధర్ బాషా, విశ్రాంత బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం చంద్రశేఖర్, దాత ఎం వి ఎన్ ప్రసాద రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంయుక్త సేవా సంస్థ ఉపాధ్యాయులు వ్యవహరించారు.

'కావలి'లో వైసిపి మండల అధ్యక్షులు నియామకం

ప్రజాశక్తి-కావలి


కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి కావలి టౌన్
వాయిల తిరుపతి కావలి రూరల్
దండా కృష్ణారెడ్డి అల్లూరు నగర పంచాయతీ
బీద రమేష్ అల్లూరు
మద్దిబోయిన వీర రఘు బోగోలు
తాళ్లూరు ప్రసాద్‌నాయుడు దగదర్తి

కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, కావలి మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి కృషి మేరకు కావలి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను ఆ పార్టీ అధిష్టానం ఆదివారం ప్రకటించింది. కావలి పట్టణం – కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కావలి రూరల్ మండలం– వాయిల తిరుపతి, బోగోలు మండలం–మద్దిబోయిన వీరరఘు యాదవ్, దగదర్తి మండలం– తాళ్లూరి ప్రసాద్‌నాయుడు, అల్లూరు నగర పంచాయతీ– దండా కృష్ణారెడ్డి, అల్లూరు మండలం–బీద రమేష్ బాబులను ఎంపిక చేశారు. ఈ మేరకు వారు మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డికి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి, కాకాణి గోవర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

రూ.5లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి-అల్లూరు



నార్త్ ఆములూరు పంచాయతీ పరిధిలో ఉన్న గొల్లపాలెంలో ఉన్నటువంటి చైల్డ్ చైల్డ్ ఆశ్రమానికి హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానా రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎంఎన్ రావు రూ.5లక్షల చెక్కుని వారి ట్రస్ట్ సభ్యుల ద్వారా చైల్డ్ ఆశ్రమంలో పంపారు. శరత్ బాబును గుర్తించి వారికి ఆదర్శ పురస్కార్ అవార్డుని అందజేశారు. అనంతరం వారి ప్రతినిధులు తెలంగాణ హైకోర్టు రిజిస్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనాథలను గుర్తించి వారికి అండగా నిలబడుతున్న చైల్డ్ ఆశ్రమం నిర్వాహకులు శరత్‌బాబును ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎంఎస్ మూర్తి, శరత్ బాబు, గోపీచంద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

వైసిపి అధ్యక్షుడిగా రఘు

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండల వైసిపి మండల అధ్యక్షుడిగా మద్దిబోయిన వీర రఘును ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు మాజీ ఎంఎల్ఎ, వైసిపి ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తెలిపారు. రామిరెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎవరితో విభేదాలు లేకుండా చిన్నాపెద్దా తేడా లేకుండా అందరినీ కలుపుకొని పోయే మంచి వ్యక్తి వీరరఘు అని పేర్కొన్నారు.

నేడు కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల కేంద్రమైన వరికుంటపాడులో వెలసి ఉన్న శ్రీ పద్మావతి శ్రీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు శ్రీ గోదాదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ అమ్మాజీ దంపతులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనే దంపతులందరూ 9 గంటలకల్లా ఆలయం వద్దకు రావాలని పిలుపునిచ్చారు.



ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-కావలి

కావలి వెంగళరావు నగర్‌లోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆవరణంలో ఆదివారం డాక్టర్ జి.వి.కె. మెమోరియల్ నెల్లూరు హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కోశాధికారి గాలి శ్రీనివాసులు మాట్లాడుతూ కేవలం మందులు అందజేయడం మాత్రమే కాక, ఆహారం, జీవనశైలి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జి.వి.కె. ట్రస్ట్ ఇలాంటి వైద్య శిబిరాలను ప్రతి జిల్లాలో నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసాదరెడ్డి, డాక్టర్ నవీన్, విశ్వశాంతి స్కూల్ డైరెక్టర్ డి.వి. రమణయ్య, యు.టి.ఎఫ్ నాయకులు కూరపాటి రమేష్, రామకృష్ణ, కె.కృష్ణారెడ్డి, డాక్టర్ జివికె ట్రస్ట్ ట్రెజరర్ గాలి శ్రీనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 150మంది పేషెంట్లు సుగర్, బి.పి వ్యాధులకు పరీక్షలు చేయించుకుని మందులు తీసుకుని వెళ్లారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని గ్రామాలలో కోడి పందేలు, పేకాట, జూదాలు ఆడిన లేదా నిర్వహించిన అటువంటి వారిపై ఎస్ఐ కె.శ్రీనివాసరావు హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించి పేకాట, కోడిపందేలు నిర్వహించిన ఎపి గేమింగ్ యాక్టివ్, జంతుహింస నివారణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని గ్రామాలలో ఏదైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే పోలీస్ వారికి 112 కాల్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. సంక్రాంతి సందర్భంగా సెలవులకి గానీ లేదా ఏదైనా ఇతర ముఖ్యమైన కార్యక్రమాల కోసం వేరు గ్రామాలకు లేదా పట్టణాలకు వెళుతుంటారని, అటువంటి వారి ఇంటిలో విలువైన బంగారు ఆభరణములు, డబ్బులు పెట్టుకుని వెళ్లరాదని, అలా వెళ్లినా తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇతర ప్రదేశాలకు వెళ్లేటప్పుడు ఆభరణాలు, డబ్బులు వెంట తీసుకుని వెళ్లాలని లేదా బంధువుల ఇళ్లలో, బ్యాంకులో భద్రపరుచుకుని వెళ్లాలని కోరారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు ఏఎస్పేట ఎస్సై ఏ సైదులు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఎక్కడైనా కోడి పందేలు, పేకాట ఆడిన లేదా అక్రమ మద్యం అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఫోన్‌కు వచ్చిన ఓటిపిలను చెప్పడం గానీ, లేదా వారి ఫోన్‌పే లేదా బ్యాంక్ అకౌంట్లకు, అమౌంట్ వేయడం కానీ, చేయకూడదన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండల పరిధిలో కోడిపందేలు, పేకాట లాంటి జూదాలు ఆడితే కఠిన చర్యలు తప్పవని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. పోలీస్‌స్టేషన్లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా కోడిపందేలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటివారిని కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పిస్తామన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : సంక్రాంతి సందర్భంగా మండలంలో ఎక్కడైనా కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పి.ఆదిలక్ష్మి హెచ్చరించారు. ఆదివారం పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

పలుచోట్ల నిందితులు పట్టివేత

ప్రజాశక్తి-కొండాపురం : జరుగుతున్న కోడిపందేల స్థావరంపై ఎస్ఐ వెంకట్రావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అతని దగ్గర నుండి రెండు పందెం కోళ్ళు రూ.250, డబ్బులు స్వాధీనం చేసుకున్నామన్నారు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.



ప్రజాశక్తి-కలిగిరి : జిల్లా ఎస్‌పి ఇన్‌స్ట్రక్షన్స్ మేరకు, కావలి డిఎస్‌పి, సిఐ ఆదేశాల మేరకు కలిగిరి ఎస్ఐ ఎం.ఉమా శంకర్, సిబ్బంది కలిగిరి మండలంలోని తూర్పు గుడ్లదొన అటవీ ప్రాంతంలో కోడిపందేలు ఆడుతుండగా దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకోని, వారి వద్ద నుండి రూ.4,200 డబ్బులు, 3 కోళ్లను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేశారు.

ప్రజాశక్తి-వింజమూరు : మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామ అటవీ ప్రాంతంలో కోడిపందేలు నిర్వహిస్తున్న వారి పైన ఎస్ఐ వీరప్రతాప్ కోడి పందేలు నిర్వహిస్తున్న వారి పైన దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురిని పట్టుకొని వారి వద్ద నుండి 5కోళ్ళు, రూ.26 వేల స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వీర ప్రతాప్ మాట్లాడుతూ ఎస్‌పి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.